## గడ్డిఅన్నారం ట్రేడర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక


తులసి శ్రీనివాస్ అధ్యక్షుడు


మార్గం రమేశ్ ప్రధాన కార్యదర్శి

ఎల్బీనగర్ : గడ్డిఅన్నారం డివిజన్ ట్రేడర్స్ అసోసియేషన్ 45వ వార్షికోత్సవం సందర్భంగా అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సలహాదారులుగా కృష్ణ ప్రసాద్, చక్రధర్‌రావు, నూతన అధ్యక్షుడిగా తులసి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మార్గం రమేశ్, కోశాధికారిగా వి. శ్రీనివాస్ బాబు, ఇద్దరు అడ్వైజర్లుగా, 16 మంది కార్యవర్గ సభ్యులు నియామకం అయ్యారు. ముఖ్యఅతిథిగా రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ట్రేడర్స్ అసోసియేషన్ సభ్యులు, పరిసర ప్రాంతాల వ్యాపారులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాలతో భోగి వేడుకలు


సైదాబాద్ ఎస్బీహెచ్ కాలనీలోని పద్మావతి కల్యాణ మండపం వద్ద భోగి మంటలకు పూజలు చేస్తున్న కాలనీవాసులు


ఆర్కేపురం : ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు


మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, జనవరి13 : మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా సోమవారం భోగి సంబురాలు జరుపుకున్నారు. తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీల్లో, బడంగ్‌పేట, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భోగి మంటలతో చెడును తగలబెట్టి మకర సంక్రాంతి వెలుగుల్లో కొత్తఆశలు చిగురించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

కందుకూరు : సంక్రాంతి పర్వదినం ముందురోజు భోగి సందర్భంగా ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను పిండిపువ్వు, గరికపోచలు, పువ్వులు, నవ ధాన్యాలు, రేగిపండ్లతో అలంకరించారు. గ్రామాల్లో భోగి మంటలను వేశారు.

### పల్లెల్లో పండుగ సందడి

కందుకూరు : సంక్రాంతి సందర్భంగా పల్లెల్లో సందడి నెలకొన్నది. పట్నం నుంచి బంధువులు పల్లెటూర్లకు తరలిరావటంతో గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి శోభ సంతరించుకున్నది. పండుగలకు పల్లెలకు వెళ్లడంతో శ్రీశైలం - హైదరాబాద్ జాతీయ రహదారి నిర్మానుష్యంగా కనిపించింది.

### కాలనీల్లో సంక్రాంతి సంబురాలు

సైదాబాద్ : మలక్‌పేట నియోజకవర్గంలో ప్రజలు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం భోగి సందర్భంగా సైదాబాద్, అక్బర్‌బాగ్, ఐఎస్ సదన్ డివిజన్లలో కాలనీ వాసులు భోగిమంటలు, ముగ్గులు వేసి గొబ్బెలను అలంకరించారు. పతంగులు ఎగురవేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఎస్బీహెచ్ స్టాఫ్ హౌసింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రమేశ్, ఉపాధ్యక్షులు మురళి, జాయింట్ సెక్రటరీ ఆనంద్, జగన్నాథం పాల్గొన్నారు.

ఆర్కేపురం : మన సంస్కృతి భావితరాలకు తెలియాలని, దానికి పండుగలు దోహదం చేస్తాయని వాసవి ఇంటర్నేషనల్ పరివార్ మహిళా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు అయిత హైమ అన్నారు. శ్రీశైవ క్షేత్ర పీఠాధిపతులు శ్రీశివస్వామీజీ సూచన మేరకు పరివార్ మహిళా విభాగ్ తెలంగాణ ఆధ్వర్యంలో శ్రీశైవ క్షేత్ర పీఠం ఆర్కేపురం టెలిఫోన్ కాలనీ రోడ్డు నం.4 సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సినీఆర్టిస్ట్, శ్రీశైవ క్షేత్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎల్వా కుమార్, శ్రీశైవ క్షేత పీఠం తెలంగాణ మేనేజర్ కోటేశ్వర్‌రావు, వీఐపీ రాష్ట్ర అధ్యక్షులు జగిని శ్రీనివాస్, ఉప్పల వెంకటేశ్, జగిని శ్రీనివాస్ హాజరయ్యారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాధురి వాసు, విజయ్, వీఐపీ అంతర్జాతీయ సభ్యురాలు సమత, ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, రాష్ట్ర కోశాధికారి కోటగిరి సంధ్య, వనిత శక్తి రాష్ట్ర అధ్యక్షురాలు నకిరికంటి రేణుక, పి.హైమ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### చిత్ర లేఅవుట్ కాలనీలో..

ఆర్కేపురం డివిజన్ చిత్ర లేఅవుట్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం భోగి వేడుకలను జరుపుకున్నారు. హరిదాసు కీర్తనలు, బసవన్న ఆటలతో సందడిగా చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పెండ్యాల నగేశ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.


సైదాబాద్ : భోగి మంటలు వేస్తున్న కాలనీవాసులు


నిర్మానుష్యంగా శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి


ఆర్కేపురం : చిత్రలేఅవుట్ కాలనీలో భోగిమంటలు వేస్తున్న కాలనీ వాసులు


కందుకూరు : కాలనీవాసుల సమక్షంలో భోగి మంటలు వేస్తున్న నాయకులు




# కులాన్ని ఆపాదించడం మానాలి

బడంగ్‌పేట, జనవరి 13 : సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెలను ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ విమర్శించడం మానుకోవాలని తెలంగాణ ఉద్యమ గాయకుడు నల్లమల్ల మురళి ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రభుత్వం జారిచేసిన జీవోను సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల ఇచ్చిన్నట్లుగా మంద కృష్ణ చిత్రీకరించడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథిలో పనిచేస్తున్న కళాకారులకు ప్రభుత్వ పథకాలు, వాటిని అమలుచేసే విధానంపై ప్రజలకు వివరించడమే ఉద్యోగమన్న సంగతి మర్చిపోతే ఎలా అన్నారు. ఇక్కడి కళాకారులు ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలకు పాడకూడదన్న నిబంధనలు మొదటి నుంచి ఉన్నాయన్నారు. అలాంటి కళాకారులను తమకు ఇష్టం వచ్చినట్లు తప్పుపడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వెన్నెలకు సంబంధం ఉండదన్న సంగతి మంద కృష్ణకు తెలియక పోవడం అవివేకమన్నారు. గతంలోనే నిర్ణయం తీసుకోకున్నారని, వాస్తవాలు తెలియకుండా మాలలైతే చాలు.. అని మంద కృష్ణ నోరుపారేసు కోవడం అలవాటు అయిందన్నారు. సాంస్కృతిక సారథిలో అన్నివర్గాల కళాకారులున్నారన్నారు. వర్గీకరణ ముసుగులో ఎంతకా లం బ్లాక్‌మెయిల్ చేస్తావని ప్రశ్నించారు. ప్రజా యుద్ధనౌక గద్దరన్న కూతురుపై నిందలు వేయడం మానుకోవాలన్నారు.

## క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ఉప్పల్, జనవరి13: విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచు కోవాలని జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఉప్పల్‌లో గోవర్ధన్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ మినీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025 ముగింపు వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జాతీయ క్రీడాకారుడు విష్ణుధర్, రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, సభ్యులు సూరి వెంకట్, కుమార్, నిర్వాహకులు గోవర్ధన్, పాల్గొన్నారు.

## రెడ్డి కులస్తులు సమాజ హితం కోసం పని చేయాలి

ఉప్పల్, జనవరి 13: రెడ్డి కులస్తులు ఐక్యంగా ఉంటూ, సమాజహితం కోసం పనిచేయాలని పలువురు వక్తలు అన్నారు. నాచారంలోని హెచ్‌ఎంటీనగర్‌లో రెడ్డి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పోగుల వెంకటరమణారెడ్డి, అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు రాగిరి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నమిలికొండ భూపాల్‌రెడ్డి, కోశాధికారి కీసర రాఘవేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వీరప్రతాప్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, హన్మంతరెడ్డి, అశోక్‌రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, రాంరెడ్డి, ప్రవీన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వరలక్ష్మిరెడ్డి, జ్యోతిరెడ్డి, వినోదరెడ్డి పాల్గొన్నారు.

## మార్పు మేధావులతోనే సాధ్యం


మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, పాల్గొన్న గుజ్జ కృష్ణ, సత్యం, లెక్చరర్లు, ఉద్యోగులు

కాచిగూడ : ప్రపంచంలో జరిగిన విప్లవాత్మకమైన మార్పులు మేధావులతోనే సాధ్యమైందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. బీసీ జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, లెక్చరర్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు కామున సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో రాష్ట్ర స్థాయి బీసీ లెక్చరర్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కృష్ణ య్య హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీ ఉద్యమం అత్యంత బలంగా ఉందని, రాను న్న కాలం బీసీల రాజ్యమేనని వెల్లడించారు. బీసీ మేధావులు బలమైన ఉద్యమం చేపడితే పాలకులు దిగివచ్చి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. బీసీలకు భిక్షం వద్దు, రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను కల్పించాలని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ నినాదం అత్యంత బలంగా ఉందని, అందుకు రాజ్యాంగాన్ని సవరించి, ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెట్టింది పేదరిక నిర్మూలన కోసం కాదని, రాజకీయ పార్టీల స్వార్థం కోసమేనని ఆరోపించారు. పేద కులాలకు గౌరవం అధికారం ద్వారానే సాధ్యమౌతుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో 32 మంది జడ్జిలు ఉన్నా.. అందులో ఒక్క బీసీ కూడా లేడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ స త్యం, మామిడి విఠల్, చింతల శంకర్, డాక్ట ర్ మండలోజు నర్సింహాస్వామి, బి.శేఖర్, బాబురావు, పరశురాం, సంతోష్, పృథ్వీగౌడ్, నందగోపాల్, సుధాకర్, ఉదయ్, రఘుపతి, ఉద్యోగులు పాల్గొన్నారు.



## దేవేందర్‌రెడ్డికి నివాళి

బడంగ్‌పేట : మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడకు చెందిన మేకల దేవేందర్ రెడ్డి మృతికి మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సోమవారం వారి నివాసానికి పోయి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు.



## మంద జగన్నాథం మృతికి సంతాపం

చంపాపేట, జనవరి 13 : నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం మృతిపై ఎల్బీనగర్ దళిత సంఘం నాయకుడు బేర బాలకిషన్ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. చంపాపేటలోని మంద జగన్నాథం స్వగృహంలో ఆయన భౌతికాయాన్ని సోమవారం ప్రజల సందర్శనార్థం ఉంచారు. బాలకిషన్ ఉదయమే అక్కడికి చేరుకుని దళిత సంఘాల నాయకుడు కట్ట వెంకటేశ్, మరికొందరితో కలిసి మంద జగన్నాథం పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి, జోహార్లు అర్పించారు.

## ఎమ్మెల్యే సంజయ్‌తో రాజీనామా చేయించాలి



ఉస్మానియా యూనివర్సిటీ : సీఎం రేవంత్‌రెడ్డికి దమ్మంటే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో రాజీనామా చేయించాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పల్లయ్య మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను రేవంత్ కొనుగోలు చేసి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపైకి ఉసిగొల్పడం సిగ్గుచేటన్నారు. ప్రశ్నిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులను పోలీసు నిర్బంధంతో పాలనను సాగించలేరని దుయ్యబట్టారు. తమ వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ నాయకులు వీరేశ్, తులసిగౌడ్, రమేశ్, సోమన్న, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

## శిల్పారామంలో సంక్రాంతి సంబురాలు


కొండాపూర్ : మాదాపూర్‌లోని శిల్పారామంలో సంక్రాంతి సంబురాలు సోమవారం ప్రారంభమయ్యాయి. భోగిని పురస్కరించుకుని చిన్నారులకు భోగి పళ్ల ఉత్సవాన్ని నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా తాడేపల్లి సుబ్బలక్ష్మి బృందం సంక్రాంతి పాటలతో అలరించగా, రేణుక ప్రభాకర్ బృందం గోదా కల్యాణం కూచిపూడి నృత్య రూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

## అహమిక పుస్తకం ఆవిష్కరణ


అహమిక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 13 : సిరికోన వాక్థ్సలి(వాట్సాప్)లో ధారావాహికంగా వచ్చిన గల్పికలను అహమిక పేరుతో సంపుటిగా ప్రచురించిన పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం షేక్‌పేటలోని అపర్ణ ఒన్ క్లబ్‌హౌస్‌లో సోమవారం ప్రవాసాంధ్రులు పారనంది అరవిందరావు నిర్వహణలో జరిగింది. సిరికోన సాహితీ అకాడమీ అధ్యక్షుడు, ద్రవిడ విశ్వవిద్యాలయం పూర్వ కులపతి ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి వేదిక్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. అహమిక పుస్తకంలోని గల్పికలు పాఠకులకు చక్కగా అర్థమయ్యేరీతిలో ఉన్నాయని శ్లాఘించారు. ప్రఖ్యాత రచయిత కొడవగం టి కుటుంబరావు ప్రవేశపెట్టిన గల్పికలు అనే అతి చిన్న కథా స్వరూపం ప్రక్రియను గంగిశెట్టి లక్ష్మీనారాయణ పునరుద్ధరించడం, సిరికోన సభ్యులు భాగస్వామ్యం కావడంతో పాటు అరవిందరావు రాసిన అహమికను పుస్తక రూపంలోకి తీసుకురావడం హర్షించదగిన విషయమని నిర్వాహకురాలు అత్తలూరి విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ కోడూరి ప్రభాకర్‌రెడ్డి, నల్లాన్ చక్రవర్తి, వాసిలి వసంతకుమార్, కాసాల సర్వమంగళ గౌరి, హైమా భార్గవ్ పాల్గొని పుస్తకాన్ని సమీక్షించారు.









ఆరాంఘర్ చౌరస్తాలో... మకర సంక్రాంతి పండుగ నేపథ్యంలో పట్నం నుంచి సొంత ఊర్లకు వెళ్లడానికి సరిపడా బస్సులు లేక గంటల తరబడి బస్సుల కోసం పడిగాపులు కాస్తున్న ప్రయాణికులు